# సంగారెడ్డి వరకు మెట్రో రైల్‌ను పొడిగించాలి

- రైల్వే సౌకర్యం లేని జిల్లా కేంద్రం సంగారెడ్డి
- సీఎం రేవంత్ రెడ్డికి వినతి
- అజయ్, కోఆర్డినేషన్ అఫ్ డిఫెన్స్ రికనైజ్డ్ అసోసియేషన్ (సీడీఆర్ ఏ) జాతీయ ప్రధాన కార్యదర్శి, భారత రక్షణ మంత్రిత్వ శాఖ (జేసీఎం)



**సంగారెడ్డి ప్రతినిధి, జూన్ 9 (సిరి న్యూస్)** :రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వం సంయుక్తంగా చేపట్టనున్న ఈ ప్రాజెక్టు దాదాపు రూ.19,579 కోట్లు ఖర్చుతో 86.1 కి.మీ మేర మూడు ప్రధాన కారిడార్లుగా విస్తరించనుంది. గతంలో, అక్టోబర్ 2024లో ఫేజ్ 2ఏ ప్రాజెక్టు ఇప్పటికే ఆమోదించబడినది, దాని డి పి ఆర్ కేంద్రానికి సమర్పించబడింది. ఈ రెండు ప్రాజెక్టులూ హైదరాబాద్‌ను అంతర్జాతీయ ప్రమాణాల మౌలిక సదుపాయాలతో నగరంగా తీర్చిదిద్దడంలో కీలక పాత్ర పోషిస్తాయి. మియాపూర్ నుండి పటాన్‌చేరు వరకు 13.6 కి.మీ కారిడార్ (6 స్టేషన్లతో) ఆమోదించబడడం ప్రశంసనీయం.. పటాన్‌చేరు నుండి సంగారెడ్డి (పోతిరెడ్డిపల్లి ఎక్స్ రోడ్) వరకు విస్తరణలో చేర్చకపోవడం బాధాకరం.. ఐ డి ఏ పటాన్‌చేరు – ఆసియాలో రెండవ అతిపెద్ద పారిశ్రామిక ప్రాంతంగా పేరొందింది. ఐ ఐ టి హైదరాబాద్ వంటి ప్రతిష్టాత్మక విద్యా సంస్థ కేంద్ర ప్రభుత్వ సంస్థలు ఓడిఎఫ్ భారత్ డైనమిక్స్ లిమిటెడ్ ఉన్నాయి. పారిశ్రామిక ప్రాంతాలగా వివిధ విద్యా సంస్థలు సంగారెడ్డి- సదాశివపేట జహీరాబాద్ జోగిపేట ప్రాంతాలు అభివృద్ధి చెందుతున్నాయి. సంగారెడ్డి జిల్లా హెడ్ క్వాటర్ కావడంతో జిల్లా ప్రధాన కార్యాలయాలు, ఇతర శాఖల కార్యాలయాలు ఉన్నాయి. ఈ ప్రాంతం రోజూ వందలాది ప్రభుత్వ ఉద్యోగులు, పరిశ్రమల కార్మికులు, విద్యార్థులు వంటివారి రాకపోకలతో నిండిపోయి ఉంటుంది. పటాన్‌చేరు నుండి సంగారెడ్డి వరకు సుమారు 21 కి.మీ పొడవున ఉన్న ఈ మార్గానికి ఇప్పటికీ వేగవంతమైన రవాణా వ్యవస్థ లేదు. పూర్తిగా రోడ్డుపై ఆధార పడే రవాణా వ్యవస్థ తీవ్ర ట్రాఫిక్‌తో ఇబ్బందులు కలిగిస్తుంది. సంగారెడ్డి నుండి నగరానికి వచ్చే ప్రయాణ సమయంలో కనీసం 2.5 గంటల నుండి గరిష్ఠంగా 3 గంటల సమయం పడుతోంది. నగరంలో ఏ ఇతర మార్గానికి ఇటువంటి పరిస్థితి లేదు. ప్రస్తుతం ఇంకా అభివృద్ధి కానీ ప్రాంతం ఫ్యూచర్ సిటీకి 39 కి.మీ పొడవున కారిడార్ కు మెట్రో రైల్ మంజూరు చేసి, భారీ ప్రయాణదారులు, పరిశ్రమలు ఉన్న పటాన్‌చేరు నుండి సంగారెడ్డి వరకు 21 కి.మీ విస్తరణను చేర్చడం అత్యవసరం. దీనివల్ల మియాపూర్ నుండి సంగారెడ్డి వరకు మొత్తం 34.6 కి.మీ మెట్రో మార్గం సిద్ధమవుతుంది, ఇది మెరుగైన ప్రయాణం మరియు పర్యావరణ హిత మార్గంగా నిలుస్తుంది. మెట్రో ఫేజ్ 2 ప్రణాళికను పునః పరిశీలించి పటాన్‌చేరు నుండి పోతిరెడ్డిపల్లి ఎక్స్ రోడ్ (సంగారెడ్డి) వరకు 21 కి.మీ విస్తరణను చేర్చగలరు. ఈ విస్తరణ వల్ల ప్రాంతీయ పారిశ్రామిక అభివృద్ధికి ప్రోత్సాహం లభిస్తుంది ట్రాఫిక్, కాలుష్యం తగ్గుతుంది లక్షలాది కార్మికులు, విద్యార్థులు ప్రజల ప్రయాణానికి సౌలభ్యం కలుగుతుందన్నారు.

# జర్నలిస్టుల పిల్లలకు ఫీజు రాయితీ ఇవ్వాలి

- టీయూడబ్ల్యూజే (ఐజేయు) జిల్లా అధ్యక్షుడు బండారు యాదగిరి



**సంగారెడ్డి ప్రతినిధి, జూన్ 9 (సిరి న్యూస్)** : నిత్యం ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేటు విద్యాసంస్థల్లో నూటికి నూరు శాతం ఫీజు రాయితీని కల్పించాలని ( టి యు డబ్ల్యూ జే ఐ జే యు) తెలంగాణ స్టేట్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ సంఘం జిల్లా అధ్యక్షుడు బండారు యాదగిరి కోరారు. ఈ మేరకు సోమవారం నాడు సంగారెడ్డిలో డిఈఓ వెంకటేశ్వర్లు ను కలిసి వినతి పత్రం సమర్పించారు. తమ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు విరాహత్ అలీ ,ఉపాధ్యక్షుడు ఎం ఏ కే ఫైజల్, ప్రధాన కార్యదర్శి రామ్ నారాయణ ఆధ్వర్యంలో జర్నలిస్టుల సంక్షేమానికి తమ సంఘం పాటుపడుతుందని వివరించారు. ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వ సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాల అమలు కోసం జర్నలిస్టులు నిరంతరం కృషి చేస్తున్నారని ఆయన పేర్కొన్నారు. ఈ క్రమంలో చాలామంది జర్నలిస్టులు తమ కుటుంబాన్ని కూడా పట్టించుకోవడంలేదని అన్నారు. పేద మధ్యతరగతి వర్గాల వారే ఎక్కువమంది జర్నలిస్టులు ఉన్నారని చెప్పారు. ప్రైవేట్ విద్యాసంస్థల్లో వారి పిల్లలకు ఫీజు రాయితీ కల్పించడం ద్వారా ప్రభుత్వం అండగా నిలవాలని కోరారు. అంతేకాకుండా ప్రభుత్వ సంక్షేమ పథకాలను కూడా అర్హులైన వారికి అందించాలని విజ్ఞప్తి చేశారు. సంగారెడ్డి జిల్లాలో ఈ విద్యా సంవత్సరానికి సంబంధించి ప్రైవేటు విద్యాసంస్థల్లో నూటికి నూరు శాతం ఫీజు రాయితీని జర్నలిస్టుల పిల్లలకు కల్పించాలని డీఈఓ ను కోరారు. గతంలో కొందరు ప్రైవేటు విద్యాసంస్థలవారు డీఈవో ఉత్తర్వులను కూడా అమలు చేయలేదని ఆరోపించారు. ఈసారి ఆ విధంగా కాకుండా కచ్చితంగా ప్రతి విద్యా సంస్థ వారు అమలు చేసే విధంగా స్పష్టమైన ఆదేశాలు జారీ చేయాలని విజ్ఞప్తి చేశారు దీనికి డీఈఓ వెంకటేశ్వర్లు సానుకూలంగా స్పందించారు. జర్నలిస్టు పిల్లలకు నూటికి నూరు శాతం రాయితీని అందే విధంగా చూస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి విష్ణు ప్రసాద్, ఎలక్ట్రానిక్ మీడియా ఉపాధ్యక్షుడు మహమ్మద్ సిద్దిక్, ఫోటో జర్నలిస్టుల సంఘ నాయకుడు ఆరిఫ్, సీనియర్ జర్నలిస్టులు రవి, పరంజ్యోతి, నాగరాజుగౌడ్, శ్యాంసుందర్ రెడ్డి, రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఏఐ, రోబోటిక్ ల్యాబ్ ఏర్పాటు

**సదాశివపేట, జూన్ 9 (సిరిన్యూస్)**: సదాశివపేటలోని జీనియస్ స్కూల్ అఫ్ ఎక్సలెన్స్ లో సంగారెడ్డి జిల్లా అదనపు సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ సంజీవరావు ప్రారంభించినారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని ASP మాట్లాడుతూ మారుతున్న సమాజానికి అనుగుణంగా విద్యార్థులందరికీ ఏఐ మరియు రోబోటిక్ పరిజ్ఞానం ఎంతగానో ఉపయోగపడుతుందని తెలియజేశారు. మరియు సదాశివపెట్ పట్టణంలో మొదటిసారిగా జీనియస్ స్కూల్లో ఏఐ మరియు రోబోటిక్ ల్యాబ్ ఏర్పాటు చేసినందుకు స్కూల్ యాజమాన్యాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ వైస్ చైర్మన్ కూచి శ్రీనివాస్, సెక్రటరీ పోల వెంకటేశం కరస్పాండెంట్ రఘువర్ధన్ రెడ్డి డైరెక్టర్ అమరేందర్ రెడ్డి, ప్రిన్సిపల్ ప్రీతి,ఉపాధ్యాయులు మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# మహిళా పెట్రోల్ బంక్ ట్రయల్

- సేల్ నిర్వహణ తీరును పరిశీలించిన జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు



**సంగారెడ్డి ప్రతినిధి, జూన్ 9 (సిరి న్యూస్)** :జిల్లాలో తొలిసారిగా సంగారెడ్డి పట్టణంలో ఏర్పాటు చేసిన పెట్రోల్ బంక్ నిర్వహణ తీరును జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు మాట్లాడుతూ జిల్లా మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో పెట్రోలు బంక్ ను నడిపించేందుకు సన్నాహాలు చేస్తున్నామన్నారు. జిల్లా మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో సంగారెడ్డి పట్టణంలోని పెట్రోల్ బంక్ మొట్ట మొదటిసారిగా మహిళల చేత నడిపించబడుతుందన్నారు. సంగారెడ్డి పట్టణంలోని బైపాస్ లో షెట్రోలు బంకు నిర్మాణం ఇప్పటికే పూర్తయిందిదని, మొత్తం 14 మంది మహిళల సిబ్బంది పనిచేస్తున్నారని, అందులో ఇద్దరు మహిళలు మేనేజర్లుగా, పన్నెండు మంది మహిళలు ఆపరేటర్లుగా ఇక్కడ విధులు నిర్వహిస్తున్నారని తెలిపారు.ఈ పెట్రోల్ బంకు నిర్వహణ ద్వారా మహిళల కుటుంబాలు ఆర్థికంగా బలపడే అవకాశాలు ఉన్నాయన్నారు. త్వరలోనే పెట్రోల్ బంకుకు సెక్యూరిటీ నియమిస్తామన్నారు. ట్రయల్ సేల్ అనంతరం వినియోగదారులకు ఉత్తమ సేవలు అందించాలని సిబ్బందికి సూచించారు.జిల్లా కలెక్టర్ వాహనంలో డీజిల్ పోయించుకొని తన సొంత డబ్బులను ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పిడిడిఆర్ డిఒ జ్యోతి, అదనపు డి ఆర్ డి ఒ జంగారెడ్డి, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# షట్కార్‌కు ఆహ్వానం



**నారాయణఖేడ్, జూన్ 9 (సిరి న్యూస్)**: ఖేడ్ షహీన్ గ్రూప్ ఆఫ్ మేనేజింగ్ డైరెక్టర్ అబ్దుల్ మొయిజ్, ఆధ్వర్యంలో జరిగే వ్యక్తిగత అభివృద్ధి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జహీరాబాద్ ఎంపీ సురేష్ కుమార్ షెట్కార్, ఖేడ్ ఎమ్మెల్యే డా" సంజీవరెడ్డి కి ఆహ్వాన పత్రాన్ని అందజేశామన్నారు. షాహీన్ గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్ నారాయణఖేడ్ మేనేజింగ్ డైరెక్టర్ అబ్దుల్ మొయిజ్ తెలిపారు. సోమవారం ఆయన విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ.. ఈనెల 11వ తేదీ సాయంత్రం 7 గంటలకు నారాయణఖేడ్ పట్టణంలోని రెహమాన్ ఫంక్షన్ హాల్ లో జరిగే వ్యక్తిగత అభివృద్ధి కార్యక్రమానికి హాజరవుతున్నారు. కార్యక్రమానికి నారాయణఖేడ్ నియోజకవర్గం పరిధిలోని విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, ప్రముఖులు యువత నాయకులు హాజరుకావాలని కోరడమైనది. ఈ కార్యక్రమంలో చైర్మన్ ఆఫ్ షాహిన్ గ్రూప్ షహీన్ గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్ డాక్టర్ అబ్దుల్ ఖదీర్, ప్రేరణాత్మక వక్త మునవర్ జమ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడతారన్నారు. అధిక సంఖ్యలో ప్రజలు హాజరై ఈ కార్యక్రమానికి విజయవంతం చేయాలని ఆయన కోరారు.